




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 99, పేజీలు - 08

ఆదివారం, సెప్టెంబర్ 14, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







## బీఆర్ఎస్ వైఫల్యమే
# కాంగ్రెస్‌కు బలం

### ఇన్ని సమస్యలు వెంటాడుతున్నా బిందాస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్-1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్ గా ఉంటోంది. రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది.

#### కాంగ్రెస్ సర్కార్ ను చుట్టుముడుతున్న సమస్యలు

తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ.8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు, వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ-ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది.దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

#### యూరియా కొరతతో రైతులకు ఇబ్బందులు

2025 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో యూరియా కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ చూసినా రైతుల క్యూలు కనిపిస్తున్నాయి. రైతులకు సరైన సమాచారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం విఫలమయింది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోసం 42%

2లో..

## ఈశాన్య భారతం దేశానికే
# 'గ్రోత్ ఇంజిన్'

- మిజోరంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం
- దేశానికి ఈశాన్య రాష్ట్రాలు వృద్ధి చోదక శక్తిగా మారాయని వ్యాఖ్య
- కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని



ఐజ్వాల్ (ప్రశ్న న్యూస్) ఈశాన్య భారతదేశం ఇప్పుడు దేశానికే ఒక 'గ్రోత్ ఇంజిన్' (వృద్ధి చోదక శక్తి) అని, గత 11 ఏళ్లలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం మిజోరంలో పర్యటించిన ఆయన, రాష్ట్రంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఒకప్పుడు 'సరిహద్దు రాష్ట్రం'గా పిలిచే ఈశాన్యం, ఇప్పుడు దేశానికి 'ఫ్రంట్ రన్నర్'గా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ పర్యటనలో భాగంగా అత్యంత కీలకమైన 51.38 కిలోమీటర్ల బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. దీంతో పాటు ఐజ్వాల్‌ను దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, గువాహటిలతో కలిపే మూడు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కొత్త రైల్వే లైన్, సర్వీసులతో మిజోరం

2లో..

## శాంతిభద్రతలకు
# ప్రాధాన్యం ఇవ్వండి

### - జిల్లా ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- శాంతిభద్రతల పరిరక్షణకే అత్యంత ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించవద్దని కఠిన హెచ్చరిక
- వివేకా హత్య, సింగయ్య మృతి కేసులను అధ్యయనం చేయాలని సూచన
- దర్యాప్తులో టెక్నాలజీ వాడకం పెంచాలని ఆదేశం
- 'రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్' విధానాన్ని పాటించాలని పోలీసులకు పిలుపు

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, తద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపడి రాష్ట్ర వృద్ధి రేటు పెరుగుతుందని ఆయన

2లో..



## తెలంగాణకు చెందాల్సిన నీటి వాటాల్లో
# ఒక్క చుక్క కూడా వదులుకోం

- కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని వ్యాఖ్య
- నీటి వాటాను సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపణ

2లో..



# ఏపీ రాజకీయాల్లో సంచలనం

- విజయవాడలో బొత్స, షర్మిల మధ్య ఆసక్తికర సన్నివేశం
- విశాఖ ఉక్కు రౌండ్‌టేబుల్ సమావేశంలో ఘటన
- మర్యాదపూర్వకంగా మాట్లాడుకున్న ఇరువురు నేతలు

2లో..



## ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్
# రేడియల్ రోడ్డు

- పనులు ప్రారంభించిన అధికారులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు రోడ్డును కనెక్ట్ చేసేందుకు రేడియల్ రోడ్లు తెరపైకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ రోడ్లను అనుసంధానించడానికి ప్రస్తుతం ప్రణాళికలు జరుగుతున్నాయి. ఈ కొత్త మార్గాల నిర్మాణం హైదరాబాద్,చుట్టుపక్కల ప్రాంతాల

2లో..

## పార్కింగ్ కష్టాలకు
# చెక్

### - హైదరాబాద్‌లో ఆటోమేటిక్ పార్కింగ్ కాంప్లెక్స్‌లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రపంచంలోని మహా నగరాల్లో ప్రస్తుతం 41వ స్థానంలో ఉంది. మెట్రో పాలిటన్ సిటీగా దినదినాభివృద్ధి చెందుతోంది. అటు టెక్, ఐటీ సంస్థలు ఇటు రియల్ ఎస్టేట్ రంగంలో ముందంజలో ఉంది భాగ్యనగరం. హైదరాబాద్ లో జనాభా రోజు రోజుకూ పెరిగిపోతోంది. 2025 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత జనాభా కోటీ 13

2లో..

## ఆ గాయం జీవితాంతం
# వెంటాడుతుంది

### - మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పిల్లల భద్రత, మహిళా రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సీఐఐ, యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మాసూమ్ సమ్మిట్' 10వ వార్షికోత్సవానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. పిల్లలు మన భవిష్యత్తు అని వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ అని మంత్రి తెలిపారు. ఈ నెల 22వ తేదీన మహిళా భద్రతపై మేధావులు, ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సదస్సును నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. వారు ఇచ్చిన అభిప్రాయాల

2లో..



## గ్రూప్-1 పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో
# విచారణ జరిపించాలి

### - మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అని మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. గ్రూప్-1లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం డిమాండ్ చేశారని తెలుస్తోంది అని అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తే వాస్తవాలు అనేవి బయటకు వస్తాయి అని తెలిపారు.సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు కీలక ప్రసంగం చేశారు. 'రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన

2లో..

## ఏపీ ప్రభుత్వంపై
# కుట్రలు మొదలయ్యాయి

### - ఎవరూ ఆవేశాలకు లోనై ఘర్షణకు తావీయవద్దు



అమరావతి (ప్రశ్న న్యూస్) 'రాష్ట్రంలో అభివృద్ధి దిశగా సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న ఈ తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా కుట్రలు మొదలయ్యాయి. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.'సామాజిక మాధ్యమాల ముసుగులోనో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో మార్గంలోనో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని పదేళ్లుగా చూస్తున్నాం. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయవద్దు. అలా ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయి.'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

#### సమస్య జటిలం చేయవద్దు

'ఇటీవల మచిలీపట్నంలో

2లో..

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి
# శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

బాన్సువాడ, : బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం కామారెడ్డి జిల్లా బీర్కూర్, తిమ్మాపూర్ శివార్లో వెలసిన తెలంగాణ తిరుమల దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతులు, హోటల్ భవనం నిర్మాణం, గ్రంథాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# దేవి శరణ నవరాత్రుల పోస్టర్ విడుదల



షాద్‌నగర్,: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫరూఖ్ నగర్ శ్రీ శ్రీ శ్రీ అంబా భవానీ మాత దేవాలయంలో ఈ నెల 22-09-2025 నుంచి 2-10-2025 వరకు జరగనున్న దేవి శరణ నవరాత్రుల పోస్టర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిగిలో భారీ వర్షం..
# అన్నదాతల ఆందోళన

పరిగి, : పరిగి మండలంలో కురిసిన భారీ వర్షం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఉదయం నుంచి మేఘావృతమైన వాతావరణం మధ్యాహ్నం నుంచి కుండపోతగా మారింది. గత వర్షాల కారణంగా ఇప్పటికే చాలా పంటలు దెబ్బతిన్నాయని, తాజాగా కురిసిన వర్షానికి మిగిలిన పంటలు కూడా పూర్తిగా నాశనమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# వీడిన దోపిడీ మిస్టరీ.. నిందితుల అరెస్ట్

వికారాబాద్,: వికారాబాద్‌లో స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్‌కు రావాల్సిన రూ.40 లక్షల నగదును డ్రైవర్? మధు, సహాయకుడు సాయిబాబా తీసుకున్నారు. తిరుగు ప్రయాణంలో శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలో కారులో వస్తుండగా, వెనుక నుంచి వచ్చిన మరో కారు ఢీకొట్టింది. తుపాకీ, కత్తితో బెదిరించి దుండగులు డబ్బులు దోచుకెళ్లారు. అయితే, కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు అక్కడే వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి డ్రైవర్? మధు అని పోలీసులు గుర్తించారు. అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఓయూ పోలీస్ స్టేషన్‌లో
# కేటీఆర్ పై ఫిర్యాదు చేసిన దయాకర్

అంబర్‌పేట,: గ్రూప్ వన్ పరీక్షపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టిపిసిసి జనరల్ సెక్రెటరీ చనగాని దయాకర్ తీవ్రంగా స్పందించారు. కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ, నిరుద్యోగులతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో ఆయనపై ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కేటీఆర్ నాలుక కోస్తామని దయాకర్ హెచ్చరించారు. 'మూడు కోట్లు కొట్టు గ్రూప్ వన్ పోస్ట్ పట్టు' అని బీఆర్ఎస్ ట్విట్టర్ హ్యాండిల్ లో పోస్ట్ చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.






# గద్వాలలో కాలనీలు జలమయం

గద్వాల, : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాత్రి కురిసిన భారీ వర్షాలకు రాఘవేంద్ర కాలనీ, తేరు మైదానం, గంజి రోడ్డు పూర్తిగా జలమయమయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్లపై నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు, తెరిచి ఉన్న మ్యాన్ హోల్స్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.

# మూసీ ప్రాజెక్టులోకి వరద..
## తొమ్మిది గేట్లు ఎత్తివేత

సూర్యాపేట, : ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూసీ ప్రాజెక్టులోకి వరద పోటెత్తుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 10,373.50 క్యూసెక్కుల నీరు వస్తుండటంతో, అధికారులు తొమ్మిది గేట్లను ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 643.90 అడుగులకు చేరింది. ప్రాజెక్టులో 4.17 టీఎంసీల నీటి నిల్వ ఉందని ప్రాజెక్ట్ అధికారి మధు తెలిపారు.

# రైలుకు ఎదురుగా వెళ్లి సోమిరెడ్డి ఆత్మహత్య

నల్లగొండ, : నల్గొండ జిల్లా శివాజీ నగర్‌కు చెందిన కంప్యూటర్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డి (45) రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదం, జీతాలు రాకపోవడం, ఆర్థిక సమస్యలతో మానసిక ఆందోళనలో ఉన్నాడు. శ్రీరాంపురం సమీపంలో ఘటన జరిగింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# యూరియా కోసం రైతుల మధ్య తోపులాట

కోదాడ, : సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం ఏపూరులో యూరియా కోసం రైతులు పెద్ద ఎత్తున పంపిణీ కేంద్రం వద్ద గుమిగూడారు. ఈ క్రమంలో వారి మధ్య తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో ఎరువుల కొరత స్పష్టమైంది.

# రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రావుకు అభినందనలు




హుజూర్‌నగర్, : హుజూర్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ ను పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జితేందర్ రెడ్డి, నరేష్ కూడా పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

తుంగతుర్తి,: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, ఇంటర్మీడియట్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని, వారి హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ఐవో కూడా పాల్గొన్నారు.

## పోస్టల్ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన ఇన్స్పెక్టర్



బాన్సువాడ, : బోధన్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ బాన్సువాడ నియోజకవర్గంలోని మీర్జాపూర్ గ్రామంలోని పోస్టాఫీసును సందర్శించారు. మృతి చెందిన సల్పిడి హన్మందుల నామినీ అయిన సతీమణి సబ్బిడి జయశ్రీకి రూ.5,26,000/- పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కును గ్రామస్థుల సమక్షంలో అందజేశారు. పోస్టల్ శాఖ అందించే వివిధ బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఇన్స్పెక్టర్ సూచించారు. కేవలం ఒక సంవత్సరం ప్రీమియం చెల్లించినా పూర్తి బోనస్‌తో కూడిన మొత్తాన్ని పొందడం పోస్టల్ శాఖ ప్రత్యేకత అని వివరించారు.

## యూరియా కోసం పోలీస్ స్టేషన్‌లో
# టోకెన్లు: రైతుల ఆవేదన

కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా సరైన సమయంలో అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, యూరియా కోసం పోలీస్ స్టేషన్‌లో టోకెన్లు ఇవ్వడం ఇదే మొదటిసారి అని రైతులు ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రైతుల పట్ల ఆలోచించాలని వారు కోరారు.

## హనుమాన్ దేవాలయంలో సామూహిక చాలీసా పారాయణం

ఎల్లారెడ్డి, ప్రతి శనివారం ఉదయం 8 గంటలకు హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, హనుమాన్ మాలధారణ స్వాములు, అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు, హిందూ సోదర సోదరీమణులు, పెద్దలు అందరూ పాల్గొనాలని కోరడమైనది. ఈరోజు ఉదయం 8 గంటలకు దేవాలయ ప్రాంగణంలో సామూహిక పారాయణం జరిగింది.

# అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత

**- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని ఒక పాత ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై రమాకాంత్ తన సిబ్బందితో కలిసి శనివారం దాడి చేయగా,కోనరావుపేట మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన పెద్దగంటి అంజయ్య నిల్వ ఉంచిన పీడీఎస్ రైస్ బయటపడింది. అంజయ్యను అదుపులోకి తీసుకొని, అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# మహిళా సంఘాల సభ్యులకు చేపల పెంపకం..!!

**కొర్రమీను చేపల పెంపకానికి 5 లక్షల రుణం**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏపీఎం లు, సీసీలు సమావేశంలో జిల్లా కలెక్టర్ సర్కులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ( సిఏఎస్ ) కొర్రమీను చేపల పెంపకం యూనిట్స్ కు సంబంధించి బ్యాంకు రుణాల విషయంలో బ్యాంకర్లతో మాట్లాడటం జరిగిందని జూలూరుపాడు సిసి రామారావు తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు యూనిట్ కు 5 లక్షల వరకు బ్యాంకు ద్వారా లోను పొందే అవకాశం 30% సబ్సిడీ సదుపాయం కల్పించారని, మొదట 2 పెద్ద వాటర్ ట్యాంకులలో 1000 కొర్రమీను పిల్లలను 4 నెలలపాటు పెంచి, ఆ తరువాత 1000 చేప పిల్లలు పెరగడానికి సరిపడా నీటి కుంటను ఏర్పాటు చేసుకొని, మరో 4 నెలలపాటు నీటి కుంటలో పెంచాలని, చేపలను మార్కెటింగ్ కూడా సంస్థ చూసుకుంటుందని అన్నారు. ఈ యూనిట్ కొరకు దరఖాస్తు చేసుకునే వారికి తప్పనిసరిగా బోరు మరియు సుమారు రెండు లేదా మూడు కుంటల స్థలం కలిగి ఉండాలని, 30శాతం సబ్సిడీ పోను మిగతా రుణం నెలల వారీగా బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుందని ఆసక్తిగల మహిళా సంఘాల సభ్యులు గ్రామ మహిళా సమైక్యాలను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా అన్ని మహిళా సంఘాల సభ్యులు వినియోగించుకోవాలన్నారు.

# అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు వెంకన్న మృతి..!!

**తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలని గోపాలరావు డిమాండ్**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అనారోగ్యంతో మృతి చెందిన జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్మికుడు కంచపోగు వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని తెలంగాణా ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు డిమాండ్ చేసారు. శనివారం అనారోగ్యంతో మృతి చెందినవెంకన్న పార్థివ దేహానికి గోపాలరావు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్రావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన కార్మికుడు వెంకన్న ఖనన మట్టి ఖర్చులకు 50 వేల ఇవ్వాలని, కంచపోగు వెంకన్న కుటుంబానికి రూ.5 లక్షలుఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేయాలని, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వంలో ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

# పోలీసులు -ప్రజల మధ్య స్నేహపూర్వక నెలకొల్పేందుకు భాజపా నిరంతర కృషి

**- భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు : ఉదారి నరసింహా చారి**

**- బోయినిపల్లి నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన భాజపా నాయకులు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన సబ్ఇన్‌స్పెక్టర్ రమాకాంత్ ను శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు, భాజపా సీనియర్ నేత ఉదారి నరసింహా చారి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉదారి నరసింహా చారి మాట్లాడుతూ, "బోయినిపల్లి పరిధిలో శాంతి భద్రతలు కాపాడడంలో, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నూతన ఎస్సై రమాకాంత్ చురుకైన పాత్ర పోషిస్తారని,పోలీసులు - ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ సహకరిస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షులు ఎడపల్లి పర్శరాం,మాజీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,బొంగాని అశోక్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన నేతలకు 20 శాతం సీట్లు కేటాయించాలని వినతి

**- యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం**

**- యువజన నేతలు విత్ ఐవైసి ఆప్ తో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్**

వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇందిరా భవన్‌లో విస్తృతస్థాయి యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి వేములవాడ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ హాజరయ్యారు. ఈ సమావేశానికిముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్,టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సయ్యద్ ఖలీద్,ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ రావు,రాష్ట్ర కో-ఇంచార్జీలు కే.ఆర్ భవ్య, రోష్ని కుశాల్ జైస్వాల్ పాల్గొన్నారు.

**సమావేశంలో ప్రధాన అంశాలు:**

- మోడీ సర్కార్ ఈసీ పై దేశ ప్రజల ఓటును హరిస్తుందని, రాహుల్ గాంధీ ఆధారాలతో ఓటు చోరి విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం.



- రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ అధికార్ యాత్ర చేపట్టడం.
- రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక,స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి యువజన కాంగ్రెస్ నాయకులు ముందుకు రావడం.
- యువజన కాంగ్రెస్ నాయకులు విత్ ఐవైసీ యాప్ ద్వారా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలను సోషల్ మీడియాలో వ్యాప్తి చేయడం.



- స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్ల కేటాయింపు కోసం పార్టీ పెద్దలకు విన్నవించడం.
- బిజెపి నాయకులారా, దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం ఆపండి అంటూ బ్రోచర్ విడుదల చేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు న్యాత నవీన్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పండగలంటే విషాదమా

**గడి తప్పుతున్న సాంప్రదాయాలు**

**మితిమీరుతున్న పండగల ఉత్సవాలు**

**హద్దులు దాటుతున్న యువతా**



పండగా అంటే సంస్కృతికి సంబంధించిన ప్రవిత్రమూన రోజు. పండగా అంటే సంతోషం, ఉత్సాహం. కుటుంబం, బంధుమిత్రుల కలయిక. ప్రతి సాంప్రదాయంలో పండగకు ఓ ఆధ్యత్మికమైన కథ ఉంటుంది. దానికి కొనసాగించడానికి నేటి హిందూ, ముస్లింలు, క్రిస్టియన్లు పండగలు జరుపుకుంటారు. పండగ రోజు కొత్తబట్టలు కొనుకున్ని వేసుకుంటారు. రకరకాల పిండి వంటలతో ఊరు ఊరంతా ఘుమఘుమలాడుతోంది. దేవుని పుజలతో గుళ్లల్లో జనం హోరెత్తి పోతారు. ఇంటిలో కూడా గొప్పగా పూజలు చేసుకుంటారు. ఇంటిని అందంగా అలంకరించుకుంటారు. హిందూ సాంప్రదాయంలో ప్రతి పండగాకు ఓ చరిత్రామ్మకమైన, సంస్కృతి సాంప్రదాయకమైన కథలుంటాయి. వాటిని నేడు గంగలో కలుపుతున్నారు. నాటి కాలంలో పండగల రోజు వివిధ రకాల వేశాధారణతో పాటు, వివిధ రకాల కళలతో పండగ గొప్పతన్నాన్ని ప్రదర్శించేవారు. తోలు బొమ్మలాట, బుర్రకథలు, భజనల వంటి వివిధ రకాల వృత్తులతో పండగా విపిష్టతను ప్రజలకు చెప్పేవారు. ఇదంతా నాటి కాలంలో అనగా 1990 వరకు పండగాలు కాస్త అటూ ఇటూగానైనా పండగను పండగలాగే జరుపుకున్నారు. కానీ నేటి కాలంలో పండగ అంటే చావు. చావు అంటే పండగా అనే విధంగా మార్చారు. మన ప్రస్తుత యువత, సమాజం.

### సంక్రాంతి..

సంక్రాంతికి గొబ్బమ్మలు, హరిదాసు కీర్తనలతో పాటు భోగీ పళ్లతో స్నానాల వరకు అందంగా జరుపుకునే ఈ పండగను నేడు రెండు తెలుగు రాష్?ట్రాల్లో ఘనంగా జరుపుకుంటున్నా.. మరి అలాంటి సంక్రాంతి పండగను నేడు కేవలంలో గాలి పటాల ఏగరవేతకు అంకితం చేశారు. ఒక రోజు కాదు రెండు రోజులు కాదు దాదాపు నెల రోజుల ముందు నుంచే ప్రారంభించే ఈ గాలి పటాల ఏగరవేత్త పండగ రోజు చాలా ఘనంగా డీజే సౌండ్లతో ప్రతీ ఇంటి టెర్రస్?పై జరుపుకుంటున్నారు. ఈ గాలిపటాలకై వాడే చైనా మాంజ కారణంగా పండగ వేళ విషాధాలు అలుముకుంటాన్నాయి. ఈ మాంజ మెడకు చుట్టుకుని యేట మనం చావులు చూస్తున్నాము. ప్రభుత్వం దీనిని వాడకూడదని ప్రచారాలు చేస్తున్నా వాటిని ప్రభుత్వం కల్లు కప్పి వ్యాపారవేతలు అమ్మడం వాటి వల్ల ఏటేట మరణాలు సంభవించడం పరిపాటిగా మారింది. ఇక ఈ పండగ ప్రత్యేకతల్లో గొబ్బమ్మలు ఇవి సీటీలో ఎక్కడా కనిపించడం లేదు. హరిదాసు కీర్తనలు కాస్త కనుమరుగయ్యాయి. భోగీ పళ్ల స్నానాలు ప్రస్తుతం పాఠశాలల్లో జరుపుతున్నారు.

### వినాయక చవితి..

వినాయక చవితి అంటే వినాయకున్ని పూజించుకోవడానికి విగ్రహాన్ని గ్రామంలో స్థాపించుకోవడం. గుండ్రాల్ల పాయసం చేసి దేవునికి నైవేద్యం పెట్టి, 9రోజులు పూజించిన తర్వాత నిమ్మజ్జనం చేయడం. ఒకప్పుడు గననాథున్ని ఊళ్లలో దోరికే బంకమట్టితో చేసేవారు. తొమ్మిది రోజుల తర్వాత నిమజ్జనం చేసిన అనంతరం అది తేలికగా నీటిలో కలిసిపోయేది. కొందరూ ఆవు పేడతో చేసేవారు ఇలా చేయడ వల్ల నిమజ్జన అనంతరం అది నీటిలో కలిసినప్పుడు ఆవు పేడ చేపలకు ఆహారంగా మారుతుంది. ప్రస్తుతం గణనాథులను పెద్ద పెద్ద విగ్రహాలుగా చేసి చూపరులను ఆకట్టుకోవడానికి ప్లాస్టర్? ఆఫ్? ప్యారీస్? వాడి విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇవి నీటిలో వేస్తే తేలికపాటివి కావడంతో నీటిపై తేలియాడుతున్నాయి. పెద్ద పెద్ద విగ్రహాలను ఊళ్లల్లో నిమజ్జనం చేయలేక దూర దూర ప్రాంతాల నుంచి హైదరాబాద్?కు విగ్రహాలు తరలివస్తున్నాయి. దీంతో నగరంలో ట్రాఫిక్? కంట్రోల్ చేయడం పోలీసులకు కత్తిమీది సాముల మారుతోంది. ఇక్కడ ఖైరతాబాద్? బడా గణేష్? ని చూడడానికి దూరప్రాంతాల నుంచి జనాలు వస్తారు. అలాగే నిమజ్జనం చేయడానకి ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తారు. నిమజ్జనం సమయంలో డీజే సౌండ్లతో డ్యాన్స్ లు ఆడుతారు. ఈ సమయంలోనే చాలా మంది మద్యంతాగి విగ్రహాల ముందు వింత వింత విన్యాసాలు చేస్తున్నారు. నిమజ్జనం పేరుతో సాయంత్రం నుండి మరునాడు ఉదయం వరకు బ్యాండ్ సౌండ్ లతో ప్యాడ్ బ్యాండ్ పేరుతో ప్రజలు నిద్రపోకుండా భారీ శబ్దాలతో చెవులు చిగురుపడే విధంగా విగ్రహాలను తరలింపు చేస్తున్నారు ఇదేమి భక్తి వాళ్లకే తెలియాలి.

పెద్ద విగ్రహాలు నిమజ్జనం చేసే సమయంలో పండగ వేళలో విషాదాలు అలుముకుంటున్నాయి. సంతోషాలు దుఖాలుగా మారుతున్నాయి. అంతే కాదు ఎంతో భక్తితో పూజలు చేసిన గణేశని హుస్సేన్? సాగర్? మురికి నీటిలో ఘనంగా నిమజ్జనం చేస్తున్నారు.

### హెూలి..

హెూలీ పండగ రంగులను సాదారణంగా మొదుగు పువ్వుతో చేస్తారు. ఆ రంగులను ఒంటిపై చల్లుకుని కాస్సేపు సరదాగ ఆడుకున్నాక స్నానాలు చేస్తారు. ప్రస్తుతం హెూలీ రంగులు వివిధ రకాల కెమికల్స్తో తయారు చేసినవి వాడుతున్నారు దాంతో అవి చిన్నపిల్లల కంటిలోకి వెళ్లితే వారు చూపును కోల్పోవలసి ఉంటుంది. ఈ రంగులు మనిషికి క్యాన్సర్? ని తీసుకువచ్చేవి. ఈ రంగులతోనే కాకుండా హెూలీ రోజు రంగులు చల్లుకున్న అనంతరం మందుబాబులు సిట్టింగ్? వేసుకుని తప్పతాగి ఈతకు వెళ్తున్నారు. అక్కడ నీటిలో మునికి చనిపోతున్నారు.

### దీపావళి..

దీపావళి పండగను కేవలం దీపాలతో జరుపుకునేవారు పెద్దరు. నేడు దీపావళి పండగను పెద్ద పెద్ద బాంబులతో ఊరు ఊరంతా హెూత్తిస్తున్నారు. నాటి కాలంలో పాము బిల్లలు, చిన్న చిన్న సౌండు ఇచ్చే బిల్లలు ఉండేవి. ప్రస్తుతం వివిధ రకాల క్రాకర్స్, లక్ష్మీబాంబులు, చిచ్చుబుడ్డీలు, సురసుర, స్వీట్? బాంబ్?, స్కైఫైర్?, రంగుల రాకెట్లు, ఫుల్? బాంబులు పుష్పాలు, లక్షలు, మైనా లాంటివి పెద్దపెద్దవి వాడుతున్నారు. వీటి వల్ల శబ్దకాలుష్యం అవుతోంది. అంతేకాదు ఈ బాణ సంచలో కూడా వివిధ చోట్ల ప్రాణాలు పొగట్టుకుంటున్నారు. వీటిని కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, కల్లు, చెవులు, చర్మ, దుస్తులు జాగ్రత్తగా చూసుకోవాలని ప్రభుత్వాలు ఎంత హెచ్చరించినా పట్టించుకోరు.

### ప్రభుత్వా ఏం చేయాలి..

ప్రభుత్వాలు ప్రతీ పండగకు ప్రచారాలు చేస్తున్నారు. అవి ప్రచారాలకు మాత్రమే అంకితమవుతున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వాలు ఆంక్షలు కఠినంగా నిర్వహించాలి. అన్ని పండగలను ప్రకృతికి బంధువుగా జరుపుకోవాలంటే ముందుగా మారాల్సింది వ్యాపారస్తులు డబ్బును పొగుచేసుకోవడం కోసం ప్రజలను గడితప్పిస్తున్నారు. పట్టుబడితో ప్రభుత్వాలు సొమ్మకడుతున్నారు. అంతకు మంచి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ప్రభుత్వ సూచనలు తూచా తప్పకుండా పాటిస్తే ఓ తల్లి కడుపుకోతకు నువ్వు కారణం కావు కదా.. అప్పుడు వ్యాపారస్తుల కుటుంబమే కాదు. కొనేవారి కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయి. ఎవరో ఒక్కరు కదా చస్తే అనుకోవద్దు ఆ ఒక్కటి మన కుటుంబంలో జరగదని గ్యారంటీ ఏంటీ? కాబట్టి వ్యాపారస్తుల విషయంలో ప్రభుత్వం ఇప్పటికైనా నిఖాసైనా.. ఖచ్చితమైన నియమ నిబంధనలతో వ్యవహరించాలని కోరుతున్నాను.

### చివరగా..


సాంప్రదాయానికి భిన్నంగా తెలుగువారు పండగలను జరుపుకుంటున్నారు. దీని కారణంగా శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగిపోతున్నాయి. అంతే కాదు మనిషి ప్రాణాలకు హానికలిగించే ఎన్నో రకాల క్యాన్సర్? క్రిములతో మనం స్నేహం చేస్తున్నట్టే. పండగలు ప్రాణాలు పోవడానికా జరుపుకునేది. పండగలను పూజ భజనలతో కాకుండా మద్యం, డిజే సౌండ్లతో జరుపుకుంటున్నారు. మద్యం మత్తులో ఏం జరుగుతుంతో తెలుసుకునే లోపు ఇంటికీ దీపాన్ని వెలిగించే వెలుగు ఆరిపోతోంది. ఎన్నో చోట్ల పండగలు విషాదంగా మారుతున్నాయి. ఇలా పండగలను జరుపుకోవడం వల్ల పేపర్లలో, టీవీలలో న్యూస్? అవుతారే తప్పా. అంతకు మించి ఏం అవ్వలేరు. మహా అయితే ఓ ఇంటి తల్లికి కడుపుకోత మిగులుతోంది. పండగలను పండగలాగే జరుపుకుందాం. సాంప్రదాయం అనేది ప్రకృతికి సంబంధించినది. దానిని వృద్ధి పరచాలే తప్పా త?పశుద్ధి చేయకూడాదు. ఎదుటి వారికే కాదు ప్రకృతికి కూడా మనం ఏది ఇస్తే అదే మనకు తిరిగి ఇస్తుందన్న సంగతి మరిచిపోవద్దు.



**కవిరత్న అమీనా కలందర్**
**సీనియర్ జర్నలిస్ట్**

# విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయకండి

## ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయండి



తార్నాక(ప్రశ్న న్యూస్) విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలనే ఈ ప్రభుత్వం చేయవద్దని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వము విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా కేవలం కాళేశ్వరం,మిషన్ భగీరథ పథకాలకే వేల కోట్లు ఖర్చు చేసి తెలంగాణ సొమ్ము అంత కాంట్రాక్టర్లకే దోచి పెట్టారని గుర్తు చేశారు. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నాయని అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుంటే కాలేజీ యాజమాన్యాలు కూడా బంద్ పాటిస్తామని చెబుతున్నాయని ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.

# బోయిన్ పల్లిలో అభివృద్ధి పనులు:బానుక నర్మదా



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని ఒకటవ వార్డ్ లో ని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో 15.50 లక్షలతో అభివృధి పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యులు బానుక నర్మద మల్లికార్జున్.బోయిన్ పల్లి 1వార్డ్ లోని ఉమ నగర్ లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో 5 లక్షలతో ఓపెన్ నాల పైన స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించిన భాజపా నేత, సివిల్ మెంబర్ బానుక నర్మదా.అలాగే కడక్ పురలో కంటోన్మెంట్ బోర్డు నిధులతో 10.50 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు.అనంతరం బానుక నర్మద మాట్లాడుతూ ఒకటవ వార్డ్లో నిన్న రెండు నిర్మాణ పనులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని,అలాగే రాబోయే రోజుల్లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో మరిన్ని అభివృధి కార్యక్రమాలు చేపడతాం అని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,బిజెపి వార్డ్ అధ్యక్షులు జైపాల్రాకేష్,రాష్ట్ర బీజేపీ నాయకులు రాయల్ కుమార్,ఉమ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మొహమ్మద్ బద్రుద్దీన్ కాలనీ వాసులు అంజన్ కుమార్ యాదవ్, ఓమ్ ప్రకాష్ యాదవ్, రమణ,దత్త్రేయ,నజీర్ హుస్సేన్,అనిత,దమయంతి,శాంతి ముదిరాజ్,ఏకాంబరం, బద్రు,దిలావర్,చోటు,షాకిబ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్సిన్తో గర్భాశయ క్యాన్సర్కు చెక్

## ఐఎంఏ జగిత్యాల, గైనకాలజీ అసోసియేషన్ జగిత్యాల



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) సర్వైకల్ క్యాన్సర్ నివారణను వ్యాక్సిన్ తో చెక్ పెట్టవచ్చని, వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. జగిత్యాల ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల , గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు.హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పేర్కొన్నారు. దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి శ్రీలత పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి కోరారు. జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో ఈరోజు జరిగిన వ్యాక్సినేషన్ లో 59 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా హేమంత్, కోశాధికారి కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వోద్నాల రజిత, డాక్టర్ స్వరూప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం జాతీయాధ్యక్షులు కృష్ణయ్యకు బీసీ నేతల జన్మదిన శుభాకాంక్షలు

## - కురుమ సంఘం జిల్లాధ్యక్షులు : ఏనుగుల కనుకయ్య



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) కురుమ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనుకయ్య మాట్లాడుతూ కృష్ణయ్య నిర్వహిస్తున్న సామాజిక సేవలు, బీసీల సంక్షేమానికి చేస్తున్న కృషి అభినందనీయమని,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ బీసీ ల సంక్షేమానికి పాటుపడటంలో భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లా బీసీ నేతలునాగారం కొమురవ్వ,మ్యాకల పరశురాం,సంబ లక్ష్మీరాజం, తదితరులున్నారు.

# ఉపరాష్ట్రపతిగా భాజపా అభ్యర్థి గెలుపు:తిరుపతి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతంలో నిన్న సాయంత్రం భారత దేశ ఉప రాష్ట్రపతిగా సి పి రాధాకృష్ణన్ భారీ మెజార్టీ తో గెలిచిన సందర్భంలో ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు భారతీయ జనతా పార్టీ నాయకులు.దేశంలో బిజెపి పరిపాలన అదుర్స్ అంటున్న మేధావులు.ఇవాలా ప్రపంచం మొత్తం దేశం వైపు చూస్తుంది.గత దశాబ్ద కాలంలో భారతదేశం ఎన్నో అద్భుతాలు సృష్టించిన విషయం అందరికి తెలిసిందే! మొన్నీ మధ్య పాకిస్థాన్ తో యుద్ధం చెయ్యాల్సిందే అంటూ రంగంలోకి దిగితే రెండు మూడు రోజులకే తోక ముడిచి ఓటమిని అంగీకరించిన ఆ దేశం.అది మోడీ ఐడియాలజీ అని గొప్పగా పొగిడినా బోయిన్ పల్లి డివిజన్ భాజపా నేత ఏనుగుల తిరుపతి.ఈ కార్యక్రమంలో భారతీయ నత పార్టీ నల్లోల్ల శేఖర్,హర్జీత్ సింగ్,ప్రేమ్ ముదిరాజ్,మధు ముదిరాజ్,సాయి,వెంకటేశ్,లడ్డు,కిరణ్ సాయి,రమేష్,సందీప్ సింగ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.వర్షం నీరు ప్రవాహాన్ని గమనించి తిరుపతి.. నిన్న శనివారం ఉదయం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో సాయి సాగర్ ఎంక్లేవ్ కాలనీ ప్రెసిడెంట్ భార్గవ్,మనీష్ తో కలిసి ఆ ప్రాంతంలో వర్షపు నీరు,డ్రైనేజీ నీరు వలన తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆదేశాలకనుగుణంగా సమస్య పరిష్కారానికి ఆ ప్రాంతాన్ని సందర్శించి అధికారులతో చర్చించారు. అలాగే వీధిదీపాలు, చెత్త డంపింగ్, దోమల సమస్య, మురుగు నీరు రోడ్లపై పారడం తదితర సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చిన బిజెపి నేత ఏనుగుల తిరుపతి.విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొనాలి... నిన్న ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ భవాని నగర్ లో ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరిగిన విశ్వకర్మల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన భాజపా నేత ఏనుగుల తిరుపతి. బోయిన్ పల్లి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రమేష్ చారి,రామలింగాచారి సాయి చారి,హరిబాబు, ఉమాపతి రవిశంకర్,ప్రవీణ్ చారి కాలనీ పెద్దలు అందర్నీ కలిసి ఈ నెల 17న జరిగే విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొంటానని తెలియజేశారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామీ వారి ఆశీస్సులు తీసుకున్నారు.

# వేములవాడ క్షేత్రాన్ని టెంపుల్ సిటీగా మారుస్తాం

- భక్తులకు సులభంగా, వేగంగా దర్శన భాగ్యాన్ని కల్పిస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి - ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు - ఆది శ్రీనివాస్
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగులు
- వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం
- సులభ దర్శనం - మెరుగైన వసతులు ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక తో కృషి
- మొదటి దశలో రూ.111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు
- రూ.35.25 కోట్లతో అన్నదానసత్ర భవన నిర్మాణ పనులు ప్రారంభం
- విప్ ఆది ప్రత్యేక చొరవతో 47.86 కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు
- సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు కృతజ్ఞతలు
- 2027 నాటికి ఆలయ అన్ని దశల పనులు పూర్తి చేయడమే లక్ష్యం
- వేములవాడలో తీరనున్న ట్రాఫిక్ సమస్య - భక్తులకు అందుబాటులోకి రానున్న అన్ని వసతులు
- విటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ : సందీప్ కుమార్ ఝూ
- వేములవాడ రాజన్నాలయం విస్తరణ పనులపై "ప్రజాప్రశ్న దినపత్రిక" ప్రత్యేక కథనం





వేములవాడ(ప్రశ్నన్యూస్) దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం,మెరుగైన వసతులు కల్పించే దిశగా పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ,అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి,రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది. వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం,పండితులు, ప్రముఖులు,పట్టణ పెద్దల సూచనలు,స్థానిక ప్రజల అభిప్రాయాలు,మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది.ఆలయ నిర్మాణ డిజైన్లను ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

### మార్గం.. సుగమం..

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వి.టి.డి.ఏ. వైస్ చైర్మన్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ల ప్రత్యేక చొరవతో రోడ్డు విస్తరణలో ఇండ్లు,స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

### ఆకర్షణీయంగా మహా మండపం - గోపురాలు

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం,నిత్య కళ్యాణ మండపం,ధర్మ గుండం పునరుద్ధరణ,కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానుంది.

### ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..

రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

### కొత్త నిర్మాణాలకు..

వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు,నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రాజెక్ట్ కింద రూ.150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, రూ.3.40 కోట్లతో భూసేకరణ, ప్రహరీ గోడ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

### భీమేశ్వర ఆలయంలో పనులు..



శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ.10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ.12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ.3 కోట్ల 44 లక్షలతో కళ్యాణ మండపం, హోమ,వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.

### రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి..

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు. కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీ.సీ ఫ్లోరింగ్, షెడ్లు నిర్మించారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న,సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేయించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది.

### ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ..

వేములవాడ ఆలయ అభివృద్ధి పై రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, వీ టీ డీ ఏ వైస్ చైర్మెన్,కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం, శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది.

### వేములవాడను టెంపుల్ సిటీగా మార్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నది. శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితులు, ప్రముఖుల సలహాలు,సూచనలు మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తున్నాం. భక్తులకు సులభంగా,వేగంగా దర్శనం కల్పిస్తాం.ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలను ఆది శ్రీనివాస్ తెలిపారు.

### ప్రణాళిక ప్రకారం పనులు..

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీ.టీ.డీ.ఏ ఆద్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నాము. ఆలయ విస్తరణ, రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తున్న వేములవాడ ప్రజలకు వీ.టీ.డీ.ఏ.వైస్ చైర్మెన్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంచి సినిమాలు చేస్తే చూడరు



రీసెంట్‌గా ఓ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ను 'టిల్లు స్క్వేర్‌లో మిమ్మల్ని చూసి జీర్ణించుకోలేకపోయాను' అని అభిమాని అనగా.. 'చూసిన తర్వాత జీర్ణించుకోకపోవడానికి ఏముంది. అయినా మీరు రీసెంట్‌గా వచ్చిన పరదా సినిమా చూశారా.. చూడలేదు. టిల్లు లాంటి సినిమాలు జీర్ణించుకోలేకపోయాము, తట్టుకోలేకపోయాము అంటున్నారు.. పరదా లాంటి మంచి సినిమాలు చేస్తే చూడరు. ఆ సినిమా కూడా చూసుంటే సంతోషించేవారు కదా.. మీరు చూడకపోవడం వల్లే పరదా సినిమా సక్సెస్ కాలేదు' అంటూ తెలిపింది అనుపమ. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'పరదా'. ప్రణీత్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న థియేటర్స్‌లోకి వచ్చి మిక్సిడ్ టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండా సడెన్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోస్ సొంతం చేసుకోగా.. ఈ రోజు నుంచి తెలుగుతో పాటు మలయాళంలోకి అందుబాటులోకి తీసుకొచ్చింది.

# సేఫ్ గేమ్ వదిలేస్తున్న సాయిశ్రీనివాస్



హీరోలు కెరీర్ పరంగా మార్కెట్ పెంచుకోవాలన్నా, ఇమేజ్ మారాలన్నా రిస్కులు చేయాలి. రకరకాల జానర్లు టచ్ చేయాలి. అప్పుడే నటనతో పాటు అన్నివిధాలా మెరుగు పడే అవకాశం ఉంటుంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ వరస చూస్తుంటే అదే అనిపిస్తోంది. క్రమంగా తను రొటీన్ కు దూరంగా వెళ్తున్నాడు. గ్యాప్ రావడానికి ముందు వచ్చిన చివరి తెలుగు సినిమా అల్లుడు అదుర్స్ పెద్ద పాఠమే నేర్పించినట్టు ఉంది. అందుకే తమిళంలో కమెడియన్ సూరి హీరోగా చేసిన పాత్రను ఇక్కడ రీమేక్ లో చేయడానికి సిద్ధపడ్డాడు. భైరవం కమర్షియల్ గా పెద్దగా ఆడలేదు కానీ పెర్ఫార్మన్స్ పరంగా దక్కిన మార్కులు ఎక్కువే. తాజాగా కిష్కింధపురితో మరో రిస్క్ చేశాడు. మామూలుగా హారర్ జానర్ ని స్టార్ హీరోలు ట్రై చేయరు. చంద్రముఖితో రజనీకాంత్ దాన్ని బ్రేక్ చేసినప్పటికీ మిగిలినవాళ్లు కొనసాగించలేదు. వెంకటేష్ నాగవల్లితో, నాగార్జున రాజుగారి గది 2తో లెక్క తప్పారు కానీ సరిగా వాడుకుంటే దెయ్యాల కథలు కాసులు కురిపిస్తాయి. లారెన్స్ ఇంత పెద్ద స్థాయికి రావడానికి కారణం ముని సిరీసే. అందుకే సాయిశ్రీనివాస్ ఇమేజ్ లెక్కలు, మార్కెట్ వగైరాలు చూసుకోకుండా దెయ్యాల స్టోరీకి ఎస్ చెప్పాడు. సెకండాఫ్ లో విలన్ కే ఎక్కువ ఎడ్జ్ ఉన్నా దర్శకుడు కౌశిక్ మీద నమ్మకంతో అడిగిందల్లా చేసుకుంటూ వెళ్ళాడు. కిష్కింధపురి కమర్షియల్ రేంజ్ ఏంటనేది తేలడానికి ఇంకా టైం పడుతుంది కానీ సాయిశ్రీనివాస్ నెక్స్ట్ లైనప్ కూడా డిఫరెంట్ గానే కనిపిస్తోంది.

# అమరన్ హీరోది పెద్ద సాహసమే

తెలుగులో అంతకు ముందు ఏమో కానీ అమరన్ రూపంలో సాలిడ్ బ్లాక్ బస్టర్ పడ్డాక శివ కార్తికేయన్ కు ఇక్కడ కూడా మార్కెట్ ఏర్పడింది. అందుకే పెద్దగా హైప్ లేకపోయినా మదరాసిని మంచి రేట్లకే అమ్మారు. సినిమా ఫ్లాప్ కావడం వేరే విషయం. ఏడాది గ్యాప్ తీసుకుని మూవీ చేస్తే ఇలాంటి ఫలితం దక్కడం పట్ల ఫ్యాన్స్ అసంతృప్తితో ఉన్నారు. ఇతని కొత్త చిత్రం పరాశక్తి జనవరి 14 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ మేరకు నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటన ఇచ్చింది. అయితే కోలీవుడ్ లో ఈ అనౌన్స్ మెంట్ గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఎందుకంటే పండగ బరిలో విజయ్ జన నాయగన్ ఉంది కాబట్టి.పొలిటికల్ ఎంట్రీకి ముందు విజయ్ చివరి సినిమాగా ప్రచారంలో ఉన్న జన నాయగన్ మీద



విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి. అందుకే తనతో క్లాష్ వద్దు లెమ్మని సూర్య, విక్రమ్ లాంటి హీరోలు పోటీకి దిగే రిస్క్ చేయడం లేదు. కానీ శివ కార్తికేయన్ మాత్రం సై అంటూ సవాల్ విసరడం తమిళ సీమలో హాట్ టాపిక్ అయ్యింది. అధికార పార్టీ మీద విమర్శలు చేస్తున్న విజయ్ కు పోటీగా మరో సినిమా వస్తోందంటే ఉదయనిధి స్టాలిన్ చేతిలో ఉన్న రెడ్ జాయింట్ డిస్ట్రిబ్యూషన్ మద్దతు ఆటోమేటిక్ గా పరాశక్తికి వస్తుంది. దీంతో థియేటర్ల విషయంలో టెన్షన్ పడనక్కర్లేదని ట్రేడ్ పండితుల అంచనా. ముఖ్యమైన విషయం మరొకటి ఉంది. పరాశక్తికి తెలుగులోనూ డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే హీరోయిన్ శ్రీలీల, సుధా కొంగర దర్శకత్వం, పీరియాడిక్ సెటప్ లాంటి ఆకర్షణలు చాలా ఉన్నాయి. కానీ ఇక్కడ చిరంజీవి, ప్రభాస్, రవితేజ, నవీన్ పోలిశెట్టి, శర్వానంద్ లు పండగ బరిలో నువ్వా నేనాని తలపడబోతున్నారు.

# సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు

వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.





# అలాంటి వ్యక్తి దొరికితే

## కచ్చితంగా పెళ్లి చేసుకుంటా..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా వరుస చిత్రాల్లో నటిస్తూ ఫుల్ ఫామ్‌లో ఉంది. అలాగే ఐటమ్ సాంగ్స్‌లోనూ స్టార్ హీరోలతో ఆడిపాడి అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. భాషతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఇక తమన్నా భాటియా పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఈ అమ్మడు గత కొద్ది కాలంగా విజయ్ వర్మ తో డేటింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల మనస్పర్థలు రావడంతో బ్రేకప్ చెప్పుకున్నట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ ఈ విషయంపై తమన్నా అధికారికంగా స్పందించకపోవడంతో ఫ్యాన్స్ అయోమయంలో పడిపోయారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా పెళ్లిపై షాకింగ్ కామెంట్స్ చేసింది. "నేను కచ్చితంగా పెళ్లి చేసుకుంటాను. కానీ ఎవరిని చేసుకుంటాను అనేది ఇంకా డిసైడ్ కాలేదు. నేను పెళ్లి చేసుకుంటే తమన్నా లాంటి భార్య దొరికినందుకు గత జన్మలో ఏదో పుణ్యం చేసి ఉండాలి అని అతను అనుకోవాలి. ఆ విధంగా నేను అతన్ని ప్రేమగా చూసుకుంటా. అతను కూడా నన్ను అలాగే చూసుకుంటాడు అని అనిపించిన వ్యక్తి దొరికితే ఏ మాత్రం లేట్ చేయకుండా పెళ్లి చేసుకుంటా. ఇప్పటికీ అదే ఆలోచనతో ఉన్నా. ఏజ్‌తో సంబంధం లేకుండా నేను పెళ్లి గురించి కొన్ని అంచనాలు పెట్టుకున్నాను" అని చెప్పుకొచ్చింది.

# మంచు విష్ణు ఎమోషనల్ ట్వీట్



టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా నటించిన లేటెస్ట్ మూవీ 'మిరాయ్'. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో మంచు మనోజ్ , శ్రియా శరణ్ కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమాలో తేజ సజ్జా సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. 'మిరాయ్' మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో సెప్టెంబర్ 12న థియేటర్స్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. అయితే ఇందులో మంచు మనోజ్ మహావీర్ లామా పాత్రలో నటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈక్రమంలో.. తాజాగా, మనోజ్ తన తల్లితో సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా తెలుపుతూ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "మిరాయ్ విజయం మా అమ్మ అందరికంటే ఎక్కువ గర్వంగా ఫీల్ అయింది. దీన్ని సాధ్యం చేసినందుకు మీ అందరికీ ధన్యవాదాలు. నా చుట్టూ ఉన్న నా ప్రియమైన వారితో ఇలా సంతోషాన్ని పంచుకోవడం మరింత చిరస్మరణీయంగా ఉండిపోతుంది. ప్రతి సినిమా ప్రేమికుడికి మీరు చూపించే అపారమైన ప్రేమకు నా హృదరపూర్వక ధన్యవాదాలు" అని రాసుకొచ్చాడు. అలాగే తల్లి ఆశీర్వాదం తీసుకున్న వీడియోను షేర్ చేశాడు. కాగా.. గత కొద్ది కాలంగా మంచు ఫ్యామిలీలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందుకే మనోజ్ అందరికీ దూరంగా తన భార్య పిల్లలతో ఉంటున్నాడు. చాలా రోజుల తర్వాత తన తల్లి 'మిరాయ్' విజయం తర్వాత కలిసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు మళ్లీ కలిసిపోవాలని కామెంట్లు చేస్తున్నారు.

# భీమేశ్వరాలయానికి భక్తుల రద్దీ

**- భద్రతా చర్యలు పటిష్టం చేయాలి**

**- జిల్లా ఎస్పీ: మహేష్ బి. గితే**



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు




తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తుల భద్రతా చర్యలు పటిష్టం చేయాలని, వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలోని క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కులు, పార్కింగ్ స్థలాలు తదితర సౌకర్యాలను పరిశీలించి, భక్తుల రాకపోకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు, ఈఈ రాజేష్, డీఈ మహిపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అసమానతలపై బీసీ ఆత్మాభిమాన పోరాటానికి శ్రీకారం

**- ఉత్తర తెలంగాణ లో అక్టోబర్ నుండి బీసీ సభ్యత్వ నమోదు ప్రారంభం**

**-గ్రామ కమిటీల ఏర్పాటుతో బీసీ ఉద్యమం బలోపేతం**

**- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీసీ సాధికారిత సంఘం సభ్యత్వ నమోదు అక్టోబర్ నుంచి ప్రారంభమవుతుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ తెలిపారు. ఈ నెల చివరికి గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు పూర్తి చేసి, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి వెయ్యి చొప్పున 50 వేల సభ్యత్వాలను నమోదు చేయనున్నామని, తరువాత రెండో, మూడో విడతల్లో మరో లక్ష మంది సభ్యత్వం కల్పించనున్నామని చెప్పారు. బీసీల జనాభా రాష్ట్రంలో 56.3%గా ఉన్నప్పటికీ రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన వాటా రాకపోవడంతో ఆత్మాభిమాన పోరాటం అవసరమైందని నరేందర్ అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రిజర్వేషన్లు, సబ్ ప్లాన్, బీసీ బవనాలు, ఆర్థిక కార్పొరేషన్ల బలోపేతం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అంశాలపై బీసీ ఉద్యమాన్ని గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయివరకు పటిష్టంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# మూఢ నమ్మకాల నిర్మూలనకు జనవిజ్ఞాన వేదిక కృషి

**- జన విజ్ఞాన వేదిక లక్ష్యం - ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపు**

**- జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ : చెన్నమాధవుని రామరాజు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాలను అరికట్టడం, పర్యావరణ పరిరక్షణ, విద్యా - ఆరోగ్య రంగాల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక (జేవివి) గత 37 ఏళ్లుగా కృషి చేస్తోందని జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ చెన్నమాధవుని రామరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1988 ఫిబ్రవరి 28న స్థాపించబడిన ఈ వేదిక, రాజకీయాలకు దూరంగా ఉండి, రాజ్యాంగం ప్రసాదించిన మత స్వేచ్ఛను గౌరవిస్తూ, జీవన హక్కును ప్రధానంగా భావిస్తుందని జేవివి ప్రజల్లో నేరుగా "దేవుడు లేడు" అని ప్రచారం చేయకపోయినా, మూఢ నమ్మకాలతో ప్రజలను మోసం చేసే చర్యలపై ప్రశ్నిస్తోందని, ఎన్నికల్లో కుల, మతాలకు అతీతంగా మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని పిలుపునిస్తోందన్నారు. చరిత్రాత్మకంగా 1990 దశకంలో అక్షరాస్యత ఉద్యమం, మద్యపాన నిషేధ ఉద్యమాల్లో జేవివి కృషి ఆమోఘమైందని, 2005లో శాస్త్రీయ విజ్ఞానాన్ని విస్తృతంగా ప్రజలకు అందించినందుకు గాను జాతీయ బహుమతిని అందుకుందని గుర్తు చేశారు. ప్రస్తుతం వైద్య శిబిరాలు, చెకుముకి పోటీలు, పర్యావరణహిత పండుగల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విస్తృత స్థాయిలో ప్రజల్లో చైతన్యం కల్పిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న తమిళనాడు సైన్స్ ఫోరం, కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ వంటి సంస్థలతో కలిసి "ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్"లో భాగస్వామ్యమై, జేవివి ఒకే ఎజెండాతో పని చేస్తూ సమాజంలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంచుతోందని, "ప్రజల్లో రోజురోజుకి మూఢ నమ్మకాలు పెరుగుతున్న తరుణంలో జన విజ్ఞాన వేదిక వంటి సంస్థలు మరింత బలోపేతం కావాలి. ప్రజా ప్రయోజనాల కోసం ప్రజలతో కలిసి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయి" అని జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ సి. రామరాజు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీకి వలసలు - కాంగ్రెస్ పార్టీకి వెలుగులు

**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వేళా బీఆర్ఎస్ కు ఎదురుదెబ్బ**

**- విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు**

**- కోనరావుపేటలో బిఆర్ఎస్ ఖాళీ**

**- కాంగ్రెస్ బలోపేతం**





కోనరావుపేట (ప్రశ్న న్యూస్) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ పావులు బలంగా కదుపుతోంది. బిఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బగా ఆ పార్టీ సీనియర్ నాయకులు వరుసగా రాజీనామా చేస్తున్నారు. శనివారం కోనరావుపేట మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ పిఏసీ చైర్మన్ అబ్బాసాని శంకర్ గౌడ్, మర్రిమడ్ల మాజీ సర్పంచ్ మాట్ల అశోక్, కొలనూరు ఫ్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు, మాజీ వార్డు సభ్యులు శంకరవ్వ, బొడ్డు కిషన్‌తో పాటు 20 మంది నేతలు బిఆర్ఎస్ పార్టీని వీడారు. వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నేతలు మాట్లాడుతూ, "ప్రజా సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది. బిఆర్ఎస్‌లో మాకు ఎలాంటి గుర్తింపు లేకుండా దొరల పాలన నడుస్తోంది. ప్రజలతో ఎప్పుడూ కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆది శ్రీనివాస్ నేతృత్వంలో పని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే మా లక్ష్యం" అన్నారు.

# మోదీ జన్మదిన వేడుకలు - కేంద్ర పథకాల ప్రచారానికి భాజపా బృహత్ ప్రణాళిక

**- ప్రతీ బూత్ లో జాతీయ జెండా ఎగరేయాలి**

**- సామాజిక సేవా స్ఫూర్తితో కార్యక్రమాలు చేపడుదాం**

**- భాజపా జిల్లా నాయకులు, మండల ఇంచార్జి : వాసాల రమేష్**

**-భాజపామండలాధ్యక్షులు : పంజాల ప్రశాంత్ గౌడ్**



గంగాధర (ప్రశ్న న్యూస్)భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై శనివారం మధురానగర్‌లో భారతీయ జనతా పార్టీ గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మండల స్థాయి సేవాపక్షం సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి బూత్‌లో జాతీయ జెండా ఎగరేసి, మండల కేంద్రంలో శ్రమదాన కార్యక్రమం, సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటడం, శ్రమదానం వంటి ప్రజలకు ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా నాయకులు, మండల ఇంచార్జి వాసాల రమేష్ హాజరై మాట్లాడుతూ, మోదీ జన్మదిన వేడుకలను వారం రోజులపాటు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు, శ్రమదాన కార్యక్రమాల రూపంలో నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేసి ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం, మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్, శ్రీపతి చంద్రశేఖర్ (జిల్లా కార్యవర్గ సభ్యులు), జిల్లా కౌన్సిల్ సభ్యుడు సదాల భాస్కర్, దళిత మోర్చ ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, ఆకుల మనోహర్ (జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్), కిసాన్ మోర్చా నాయకులు వినుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, కార్యక్రమ కన్వీనర్లు దయ్యాల ప్రణయ్, మాజీ ఉపసర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, బైరి ప్రభాకర్ రెడ్డి, సర్వ శ్రీనివాస్, చిందం ఆంజనేయులు, హర్షరాజు, సుంకే అనిల్, అరవింద్, గరిగంటి సుమన్, కోల శ్రీనివాస్, రేగుల భార్గవ్, కొమురయ్య, బాలు, వినోద్ వెంకటేష్‌తో పాటు అనేక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బండలింగంపల్లి గ్రామానికి చెందిన గూడూరి మనోహర్ ను, ట్రాక్టర్ ను శుక్రవారం రోజున పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, శనివారం రోజున ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అయిన గూడూరి మనోహర్ ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ కు తరలించారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి హెచ్చరించినారు.

# బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో వారం రోజుల వ్యవధిలో చనిపోయిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. బోప్పాపూర్ గ్రామపంచాయతీ వాటర్ మెన్ గా గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మారుపాక బాల ఎల్లయ్య వారం రోజుల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందారు. మృతుని భార్య లక్ష్మి తండ్రి నరసయ్య తల్లి లక్ష్మి లను ఓదార్చారు. గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల పద్మా రెడ్డి 25 కిలోల బియ్యం, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి 25 బియ్యం వెయ్యి రూపాయలు, తాజా మాజీ సర్పంచ్ కొండాపురం బాల్ రెడ్డి 50 కేజీల బియ్యం మార్కెట్ డైరెక్టర్ కొంగరి కిష్టారెడ్డి 25 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. అలాగే నాలుగు రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఈరవేణి రమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. భర్త కృష్ణ దుబాయ్ లో ఉండి బ్రతుకుతెరువు కోసం కూలి పని చేసుకుంటున్నారు. పిల్లలు లాస్య 8. ప్రణయ్ 6. శశాంక్ 2. ఉండగా వీరి పరిస్థితిని నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారిని చదివిపించే బాధ్యత ప్రభుత్వం పక్షాన తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గుండాటి రామ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి నాయకులు మెండే శ్రీనివాస్, గంట బుచ్చా గౌడ్, మార్వాక సత్యం బాల పోశయ్య, ఇల్లందుల రాజిరెడ్డి ఉన్నారు.

# నేటి ఆదివారం కోడెల పంపిణీ రద్దు

**- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి : రవీందర్ రెడ్డి**



సిరిసిల్ల/ వేములవాడ (ప్రశ్న న్యూస్)(రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలలో నేడు ఆదివారం కోడెల పంపిణీ కార్యక్రమాన్ని అనివార్యకారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజన్న కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులందరూ గమనించాలని సూచించారు. కోడెల పంపిణీ మళ్లీ తదుపరి తేదీ ఎప్పుడు పంపిణి చేస్తామనే విషయం ప్రకటిస్తామని రవీందర్ రెడ్డి ప్రకటనలో స్పష్టం చేశారు.

# యువత తప్పుదారి పెట్టకుండా చరిత్ర సత్యాన్ని కాపాడుకోవాలి

**- చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ - ఆరెస్సెస్**

**- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి : మూసం రమేష్**

**- కామ్రేడ్ జోగినపల్లి ఆనందరావుకు ఘన నివాళులు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, మాన్వాడ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ జోగినపల్లి ఆనందరావు జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూసం రమేష్ మాట్లాడుతూ, "తెలంగాణ సాయుధ పోరాటం వెనుక అనేక మంది అమరవీరుల త్యాగాలు ఉన్నాయి. జోగినపల్లి ఆనందరావు, బద్దం ఎల్లారెడ్డి, చిట్యాల ఐలమ్మ, సింగిరెడ్డి భూపతిరెడ్డి, కర్రోల నరసయ్య వంటి కమ్యూనిస్టు యోధులు దోపిడీ, కుల వివక్ష, అంటరానితనం, వెట్టిచాకిరి వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేశారు. నేడు మాత్రం బిజెపి, ఆర్ఎస్ఎస్ వంటి శక్తులు చరిత్రను వక్రీకరించి మతపరమైన విభజన సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి. యువత తప్పుదారి పట్టకుండా చరిత్ర సత్యాన్ని కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడం రమణ, జవాజి విమల, గురిజాల శ్రీధర్, సురం పద్మ, రమంచ అశోక్, గీసా బిక్షపతి, సంఘం దేవయ్యతో పాటు తదితర సీపీఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# "మేధా"పాఠాల వెనుక మాటువేసిన మూఠ

- బోయిన్ పల్లి టూ మహబూబ్ నగర్ మత్తు పదార్థాలు సరఫరా
- బావ కోసం బామ్మర్ది గలీజ్ దందా,గత కొంత కాలంగా ఈ మూఠ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా
- ఉదయం స్కూల్,రాత్రి మత్తు పదార్థాలు తయారు.మేధా పాఠశాలలో బయటపడ్డ అల్ఫాజోరం,20 లక్షల నగదు.?
- కొన్ని రోజులుగా మూడు టీంలు ఫాలో..నిన్న అడ్డంగా దొరికిపోయిన గ్యాంగ్






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లిలో మేధా హై స్కూల్ లో మత్తు పదార్థాలు లభ్యం. ఈగల్ టీం నేతృత్వంలో దాడులు నిర్వహించిన అధికారులు. శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సోదాలు నిర్వహించారు.అయితే ఈతనిఖీలో భాగంగా ఈగల్ టీం, నార్కోటిక్, ఎస్వోటి అధికారులకు ఊహకందని నిజాలు బహిర్గతంఅయ్యాయి.ఓల్డ్ బోయిన్ పల్లి చౌరస్తాలో ఉన్న మేధా హై స్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నది,ఉదయం పూట పాఠశాల విద్యార్థులకు విద్య బోధన,సాయంత్రం ట్యూషన్స్,కాస్త చీకటి పడుతేగానీ స్కూల్ నిర్వాహకులు చీకటి వ్యవహారాలకు తెర లేపరు.విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీల్లో భాగంగా ఏడు కేజీల అల్ఫాజోరం,ఇరవై లక్షలకు పైగా భారీ నగదు పట్టుకున్నట్టు సమాచారం.అసలు విషయం ఏమిటంటే మత్తు పదార్థాలు కొనుగోలు చేసే వ్యక్తులు పై అధికారులు నిరంతరం నిఘా పెడుతుంటారు.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మేధా హై స్కూల్ యాజమాన్యం పై గత కొన్ని రోజులుగా "ఈగల్ టీం", నార్కోటిక్ ,ఎస్వోటి అధికారులు ఫాలో అవుతున్నారు.నిన్న రెడ్ హ్యాండెడ్ గా అడ్డంగా దొరికిపోయిన ముఠా.విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు చేపట్టిన విచారణలో భాగంగా నిర్వాహకులు జయప్రకాష్ గౌడ్ వెల్లడించిన వివరాలు గత కొన్ని రోజులుగా జరుగుతున్న మత్తు పదార్థాల తయారీ వాస్తవమేనని అంగీకరించారు.ఆర్థికంగా స్థిరపడాలని ఈ వ్యాపారం ఎంచుకున్నట్లు, తద్వారా వచ్చిన లాభంతో పలు వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అన్నట్లు సమాచారం.సికింద్రాబాద్ బోయిన్ పల్లిలో ఉన్న మేధా పాఠశాల ప్రిన్సిపల్ జయప్రకాష్ గదిలో దొరికిన మత్తు మందు మాత్రల సంచులు.భారీగా మత్తుమందు మాత్రలు లభ్యం అవ్వడంతో షాక్ అయిన నార్కోటిక్ అధికారులు. ఈ మాత్రలతో మరికొన్ని రసాయనాలను జత చేసి ఆల్ఫాజోరం పౌడర్ తయారు చేస్తున్నట్లు గుర్తించిన ఈగల్ టీం.గత ఏడాది పాటు మేధా పాఠశాలలోని రెండవ అంతస్తులో ఒక భాగంలో సామగ్రిని,మత్తు కలిగించే మాత్రలను,రసాయలను తీసుకువచ్చి మత్తుమందు తయారు చేస్తున్నట్లు గుర్తించిన మూడు బృందాల అధికారులు.ఈ పౌడర్ ను నగరంలోని వివిధ కల్లు కాంపౌండ్లకు ఎక్కువ ధరకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.ఎల్ ఎస్ డి డ్రగ్ లాగా తయారుచేస్తూ విక్రయిస్తున్నట్లు యువతకు అమ్ముతున్నట్లు గుర్తించిన ఈగల్ టీం.నులిపురుగుల మాత్రలను ఇతర రసాయనాలతో కలిపి గంటల తరబడి మత్తు ఉండేందుకు కల్లు కాంపౌండ్ లకు సరఫరా చేస్తున్నట్లు సంఘటన స్థలంలో లభించిన ఆధారాలు.

ఫార్మా కంపెనీల నుండి పెద్ద ఎత్తున మత్తుకు సంబంధించిన మాత్రలను కొనుగోలు చేస్తున్న విషయాన్ని గమనించిన అధికారులు.

### నివ్వెర పోయిన బోయిన్ పల్లి వాసులు..

ఓల్డ్ బోయిన్ పల్లి చౌరస్తాలో ఉన్న ఎస్బీఐ బ్యాంకు పైన రెండో అంతస్తులో మేధా హై స్కూల్ ఉన్న విషయం విదితమే!కానీ అదే పాఠశాల ఉదయం స్కూల్ రాత్రి సమయంలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంగా మారడం విశేషం.గత కొన్ని రోజులుగా మాటు వేసిన ఈగల్ టీం, నార్కోటిక్, ఎస్వోటి అధికారులు నిన్న స్కూల్ నిర్వాహకులు జయప్రకాష్ గౌడ్ ని అదుపులోకి తీసుకుని విచారించగా మీడియాకు సమాచారం తెలియడంతో మేధా హై స్కూల్ ముందు మీడియా హడావిడి చూసి షాక్ అయ్యారు బోయిన్ పల్లి వాసులు.నిత్యం బిజిగా ఉండే ఓల్డ్ బోయిన్ పల్లి చౌరస్తాలో రహదారి పై ఉన్న స్కూల్ లో ఉదయం పిల్లలకు పాఠాలు, రాత్రి మత్తు పదార్థాలు తయారీ చేస్తున్నారనే విషయాన్ని విన్న బోయిన్ పల్లి వాసులు మాంద్యమాల్లల్లో చూసి సంఘటన స్థలానికి చేరుకోగ రహదారి కాస్త రద్దీతో మారిపోయింది.రోజుకు పదుల సార్లు ఆ స్కూల్ ముందు నుంచి ప్రయాణం చేస్తుంటాం కానీ ఏనాడు మాకు అనుమానమే కల్గలేదన ప్రజలు చర్చించుకుంటున్నారు.అలాగే ఇలాంటి మూఠాల గలీజ్ దందా కానరాలేదు.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బోయిన్ పల్లి వాసులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రకృతి ప్రసాదించిన కల్లులో ఈ అల్ఫాజోరం మత్తు పదార్థాలు కలుపడం వల్ల సేవించి వ్యక్తికి మరింత మత్తులో తూగుతుంటాడు.ఒకోక్కసారి ఈ అల్ఫాజోరం కల్లులో స్థాయికి మించి కలుపుతే సేవించిన వ్యక్తిల ప్రాణాలపైకి వస్తుంది. కొన్ని సందర్భంలో కొంతమంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోయిన దాఖలాలు లేకపోలేదు.ఏదేమైనా ఇలాంటి దుర్మార్గులను క్షమించద్దు అంటున్నారు బోయిన్ పల్లి ప్రజలు.

# ఆడపిల్ల కాదు చిచ్చర పిడుగు మేధస్వి

**ఏ టు జెడ్, నెలల పేర్లు రాజధానుల పేర్లు చెప్పడంలో దిట్ట**

**అనుకున్నది సాధించడంలో ఆడపిల్లలకు సాటి ఎవరూ రారు**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ శ్రీ మహాలక్ష్మి కాలనీలో విజయ్ కల్పన కు జన్మించిన రెండో సంతానమే మేధస్వి చురుగ్గా ముద్దు ముద్దుగా మాట్లాడుతూ అందరినీ ఆకర్షించింది. రెండు సంవత్సరాల వయసులో గబగబా మాట్లాడుతూ ఏ టు జెడ్, నెలల పేర్లు, భారతదేశంలో ఉన్న 29 రాజధానుల పేర్లను గబగబా చెప్పడంలో మేధస్వి కి సాటి లేరు.మేధస్వి తండ్రి కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ ఉద్యోగంలో బిజీగా ఉంటాడని, కల్పన సహధర్మచారిగా ఇంటి పనులను చక్కదిద్దుకుంటూ పిల్లలను చూసుకుంటూ చిన్నప్పటినుండి వారికి కావలసిన తెలివితేటలను పిల్లలకు నేర్పిస్తూ బుడిబుడి మాటలు మాట్లాడే వయసులో ఇలా మేధస్వి కు ఏమి చెప్పినా ఇట్లే మాట్లాడడం చూసి ఏ టు జెడ్, నెలల పేర్లు, రాజధానుల పేర్లు నేర్పియడంతో అడిగిన దానికి ఇట్టే సమాధానం చెప్పడం చూసి అందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు. పాఠశాలకు వెళ్లి చదువుకునే పిల్లలు ఇంత చక్కగా అడిగిన దానికి సమాధానం చెప్పడంలో వెనుక ముందు అవుతారని మేధస్వి అలాకాకుండా అడిగిన దానికి ఇట్టే సమాధానం చెప్పడంలో ఆ చిచ్చర పిడుగు కు సాటి ఎవరూ లేరని ముచ్చటించుకోవడం చూస్తుంటే ఇంత చిన్నతనంలోనే రాజధానుల పేర్లు గడగడా చెప్పడం చూస్తే పాఠశాలకు వెళితే అందరిలో నెంబర్ వన్ గా నిలవడం మేధస్వి కు సాధ్యమేనని తల్లిదండ్రులు చెప్పడం చూస్తుంటే నేటి సమాజంలో ఆడపిల్ల అంటే భారంగా భావించే తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటి నుండే నీతి వాక్యాలు నేర్పియడం అలవాటు చేస్తే రేపు పెద్దయ్యాక సమాజానికి ఉపయోగపడే మార్గదర్శకురాలు గా కావాలని కోరుకుంటున్నామని తల్లిదండ్రులు తెలిపారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

- ఇది స్పీకర్ పరిధిలోని అంశమన్న టీపీసీసీ చీఫ్
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని విమర్శ
- బీజేపీ పెద్దల దగ్గర కేసీఆర్ మోకరిల్లారన్న మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్యేల ఫిరాయింపు అనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలన్న బీఆర్ఎస్ డిమాండ్‌పై ఆయన స్పందిస్తూ, ఈ విషయాన్ని స్పీకర్ చూసుకుంటారని పేర్కొన్నారు.గాంధీ భవన్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి కేసీఆర్ బీజేపీ పెద్దల ముందు మోకరిల్లారని ఆరోపించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# శంషాబాద్‌లో కబ్జాదారులకు హైడ్రా షాక్

**- రూ.500 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం**

- ఇంటర్మీడియట్ బోర్డుకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన కబ్జాదారులు
- స్థానికులు, బోర్డు అధికారుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా
- శంషాబాద్‌లో పైగా భూములు లేవని తేల్చిన రెవెన్యూ అధికారుల విచారణ
- ఆలయం, మసీదు మినహాయించి అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు
- ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ హైడ్రా బోర్డు ఏర్పాటు






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ ప్రభుత్వం, కబ్జాదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా, రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం చేపట్టిన ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల స్థలాన్ని కబ్జాదారుల చెర నుంచి విడిపించారు. శంషాబాద్ మండలం, శాతంరాయ్ గ్రామంలోని సర్వే నంబర్ 17లో ఉన్న ఈ 12 ఎకరాల భూమిని ప్రభుత్వం 2011లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు కేటాయించింది. అయితే, కొంతకాలంగా ఈ స్థలంపై కన్నేసిన ఒక స్థానిక నాయకుడు, అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ ద్వారా ఆక్రమణకు పాల్పడ్డారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి, లోపల షెడ్లు వేసి తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ భూమిని అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొనుగోలు చేశామని చెబుతూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అక్రమ నిర్మాణాలు ఊపందుకోవడంతో, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు, స్థానిక ప్రజలు ఫొటోలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా అధికారులు వెంటనే రంగంలోకి దిగి, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. శంషాబాద్ మండల పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములే లేవని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. వేరే ప్రాంతంలోని రికార్డులను చూపిస్తూ కబ్జాకు పాల్పడినట్లు తేలింది. సమగ్ర ఆధారాలను పరిశీలించి, అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకున్న తర్వాత హైడ్రా అధికారులు ఆక్రమణల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. జేసీబీల సహాయంతో ప్రహరీ గోడను, షెడ్లను కూల్చివేశారు. అయితే, ఆ స్థలంలోని ఎకరం పరిధిలో ఉన్న కొన్ని నివాసాలు, ఒక ఆలయం, మసీదుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మిగిలిన భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో "ఈ భూమి ప్రభుత్వానికి చెందినది" అని పేర్కొంటూ హైడ్రా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసింది.

# వర్షాకాలంలో కరెంట్ పోల్స్ కష్టాలు



**విద్యుత్ స్తంభాలతో పొంచి ఉన్న ప్రమాదాలు**

**నిర్వహణ లేమితో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు**

మేడిపల్లి(ప్రశ్న న్యూస్) మహానగరంలో ఏ కాలనీలో చూసినా విద్యుత్ స్తంభాలు భయంకరంగా కని పిస్తున్నాయి. నాసిరకం విద్యుత్ స్తంభాలు ప్రాణాంతకంగా మారుతున్నాయి. వీటికి తోడు తుప్పుపట్టిన ఇనుప స్తంభాలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొనగా, మరోవైపు వేలాడుతున్న కేబుళ్లు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. వాటిని తమ అవసరాల నిమిత్తం కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు ఏర్పాటు చేసి తర్వాత వాటి నిర్వహణ గాలికొదిలేస్తున్నార ని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో అవి గాల్లో వేలాడుతూ ప్రజలకు ప్రాణసంకటంగా మారు తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ద్విచక్ర వాహనాదారులు వీటివల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి లో విచ్చలవిడిగా స్తంభాలపై వైర్లు వేలాడు ప్రమాదకరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. అలాగేనే నాచారం డివిజన్లో ఒక సాఫ్ట్వేర్ ఇంజినీర్ బైక్ పై వెళ్తుండగా, రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం విరిగి అతని బైక్ పై పడిపోయింది. ఈ ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన సాఫ్ట్వేర్ ఇంజినీర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

### కేబుల్ ద్వారా మానవునికి డేంజర్ బెల్స్..

ఓ వైపునకు ఒరిగి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇలాంటి స్తంభాలు ఎక్కడో మారు మూలన ఉంటే ఎవరికి కనిపించకపోవచ్చు.. ఎవరూ పట్టించుకోకపోవచ్చు కానీ నిత్యం విద్యుత్ ఉన్నతాధికారులు రాకపోకలు సాగించే గ్రేటర్ గ్రేటర్ హైదరాబాద్, మేడిపల్లి మండల పరిధిలో విద్యుత్ స్తంభాల నిర్వహణ ను గాలికి వదిలేసినట్లు విమర్శలు వినిపిస్తున్నా యి. ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్ల మధ్యలో తుప్పు పట్టి, ఒరిగిపోతున్న విద్యుత్ స్తంభాలు దర్శనమిస్తున్నాయి. భారీ వర్షాలు కురి సినప్పుడు అవి ఏర్పాటు చేసిన ప్రదేశాలు తడిసి, ఒకవైపు ఒరిగిపోయి గాలివానకు కూలిపోతు న్నాయి.

### నగరంలో తరచూ ప్రమాదాలు..

నగరంలో అనేక చోట్ల టీవి, ఇంటర్నెట్ కేబుళ్ల ఏర్పాటులో నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంత పూర్లో ఆరుగురి మృతికి కూడా ఇలా రోడ్డుకు అడ్డంగా లాగిన టీవీ కేబుల్ విద్యుత్ లైను పై



పడటమే కారణ మని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ వైర్లు తెగి కరెంటు లైన్లు, స్తంభాలపై పడితే విద్యుదా ఘాతంతో ప్రాణాలు పోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికా రులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థను తీసుకురావాలని నగరవాసులు కోరుతున్నారు.

### వరుస ప్రమాదాలతో పోలీస్ అధికారుల అలర్ట్..

కరెంట్ పోల్స్, వాటిపై వేలా డుతున్న వైర్లతో పలు ప్రాంతాలలో వరస ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ గోవింద రెడ్డి ఆదేశాలతో వివిధ ప్రాంతాలలోని కరెంట్ పోల్స్, వైర్లు ఎస్ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు. కానిస్టేబుల్, తదితరులు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588